వార్త

శుక్రవారం 10 జూలై 2009

# శ్రీరామచంద్రా మెడికల్ సెంటర్‌లో హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్ ప్రారంభం




చెన్నై పోరూరులో శ్రీరామచంద్రా మెడికల్ సెంటర్‌లో హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఓహియో యూనివర్శిటీ కార్డియోథొరాసిక్ సర్జరీ చీఫ్ డాక్టర్ బెంజిమిన్ సన్, కార్డియోవస్కులర్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ విలియం టాబర్ అబ్రహామ్

చెన్నై, జూలై 9 ప్రభాతవార్త

చెన్నై పోరూరులో శ్రీరామచంద్ర మెడికల్ సెంటర్‌లో గురువారం ఉదయం హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్‌ను ప్రారంభించారు. అమెరికాలోని కొలంబస్‌వద్దనున్న ఓహియో యూనివర్శిటీ కార్డియోథొరాసిక్ సర్జరీ చీఫ్ డాక్టర్ బెంజిమిన్ సన్, కార్డియోవస్కులర్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ విలియం టాబర్ అబ్రహామ్ ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీరామచంద్రా విశ్వ విద్యాలయం ఛాన్సలర్ వి.ఆర్. వెంకటాచలం సమక్షంలో ఆ ఇద్దరు అమెరికన్ డాక్టర్లకు డాక్టర్ తనికాచలం విజిటింగ్ ప్రొఫెసర్‌షిప్‌ను అందజేశారు. హృద్రోగ సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఈ క్లినిక్ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. పలు కారణాల వల్ల గుండెపోటు వస్తుందని, దానిని తొలిదశలోనే గుర్తించి తగు వైద్య పరీక్షలు చేసుకుంటూ నివారించవచ్చునని, అంతే కాకుండా తగు జాగ్రత్తలూ పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ తనికాచలం పేర్కొన్నారు.